175) శంకరాభరణం

ప॥ వట్టిలంపటాల బడి వడ బొరలకంటే। వొట్టినవిరతి నూరకుండుటే సుఖము॥

చ॥ పాపముమానినయట్టి బదుకొక్కటె సుఖము। కోపమువిడిచినట్టి గుణమొక్కటి సుఖము।
చేపట్టి గురుబుద్ధి సేసేటిదే సుఖము తీ-। దీపులబడనియట్టి దినమే సుఖము॥

చ॥ మహి జంచలములేనిమనసొక్కటి సుఖము। సహజాచారముతోడి జన్మమొక్కటి సుఖము।
యిహపరసాధనపుయెన్ని కొక్కటి సుఖము। బహుళపుటాసకంటె పరిపాటి సుఖము॥

చ॥ పరుల బీడించతేనిపసి డొక్కటి సుఖము। గరిమ నిజముతోడగలమాటలే సుఖము।
ధరలో శ్రీవేంకటేశుదాసానుదాసుడయి। సరవితో నడచేటిశాంతమే సుఖము॥